మంత్రి సీతక్క ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- లేదంటే ఆందోళనలు తప్పవు
- మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం

మంగపేట, జూన్ 7 : జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామన్న మంత్రి సీతక్క హామీ నెరవేర్చకపోతే ఆందోళనకు దిగుతామని మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు ఎర్రం స్వామి అన్నారు. సంఘ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి సీతక్క రాజకీయాల్లోకి వచ్చి, తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి సుమారు 20ఏళ్లుగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు, ఇండ్ల మంజూరు విషయంలో తన వంతు సహాయం చేస్తానని అనేక సార్లు ఆశపెట్టి మురిపించారని, కానీ ఇంతవరకు ఎలాంటి కార్యాచరణ జరగలేదని విమర్శించారు. జర్నలిస్టులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అధికారంలోకి వచ్చాక మంత్రి సీతక్క మర్చిపోయారని ఆరోపించారు. పాత్రికేయులు చనిపోయాక రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయడం కంటే వారు బతికుండగానే తగిన చేయూతను అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యలపై పట్ల స్పందించి ఇండ్ల స్థలాలు, ఇండ్లు, ఉచిత వైద్యం అందేలా చేయూతనివ్వాలని కోరారు. మంత్రి సీతక్క జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపతతామన్నారు. సమావేశంలో జర్నలిస్టు సంఘ సభ్యులు కల్లెబోయిన శ్రీనివాస్, మఠం రమేశ్, కురిమిళ్ల శ్యామ్, నల్లూరి మాధవ్, వడ్లకొండ వీరయ్య, పల్లాపు రమేశ్, ఇప్పాల నరేశ్, ఈసంపెల్లి సురేందర్, పొలసాని శ్రీనివాస్‌రెడ్డి, ఉగ్గుమల్ల గణేశ్ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న వాకర్స్ అసోసియేషన్

క్రీడాకారులకు వాకర్స్ అసోసియేషన్ అభినందనలు

ఏటూరునాగారం, జూన్ 7 : నల్గొండ జిల్లా నకిరేకల్‌లో ఈనెల 4నుంచి 6వ తేదీ వరకు జరిగిన బాలబాలికల జూనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారులు జాడి రాధిక, ఇమ్రాన్, జాడి వాసులను శనివారం స్థానిక వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ఈ మేరకు క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సన్మానించి అభినందించారు. ఇదే మైదానంలో వీరు శిక్షణ పొందినట్లు కోచ్ కుమార స్వామి తెలిపారు. వరంగల్ జట్టులో రాధిక, ఇమ్రాన్, వాసులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ వరప్రసాద్‌రావు, రేంజ్ ఆఫీసర్ నరేందర్, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, ముక్కెర భిక్షపతి, పాలకుర్తి శ్రీనివాస్, సాంబశివరావు, గంపల నర్సయ్య, నర్సింగారావు, రాజబాబు, చందర్, చింతలపల్లి వెంకటేశ్వర్లు, దుర్గారావు, ఎర్రల ఎల్లయ్య పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్, జూన్ 7 : జూన్ 9 నుంచి 14వ తేదీ వరకు జరగనున్న లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ నరేశ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిష్కరించుకోదగిన కేసులు ఉంటే ఉదయం 9 గంటలకు లోక్ అదాలత్‌కు హాజరై కాంప్రమైజ్ చేసుకోవాలన్నారు. కోర్టుకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, ఫొటో, ఫైన్‌కు సరిపడా డబ్బులు తీసుకొని రావాలన్నారు. వివరాలకు కోర్టు కానిస్టేబుల్ సురేశ్ 8106191802, భూపాలపల్లి సీఐ నరేశ్‌కుమార్ 8712658110, ఎస్సై సాంబమూర్తి 8712658120, ఎస్సై రమేశ్ 8712658121, ఎస్సై శ్రీలత 8143879003లను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

PLOT FOR SALE

★ఆల్ డెవలప్‌మెంట్ D.T.C.P లే-అవుట్, 1) యాదగిరి, 2) ఘట్‌కేసర్, 3) బెంగుళూర్, 4) బొంబాయి, 5) విజయవాడ, HYD హైవేలలో తక్కువ ధరకు లభించును. సెల్: 9989552041, 7095401585.
NTW-336975

జ్యోతిష్యం చెప్పబడును

★ శ్రీమేడారం ఓంశక్తి జ్యోతిషాలయం. విద్య, ఉద్యోగం, విదేశీప్రయాణం, వ్యాపారం, నాగదోషము, నరగోశ ప్రేమించుకున్న వారు దూరం అవటం, ఎన్ని సంబంధాలు వచ్చినా పెళ్లి కుదరకపోవడం, సంతానం లేకపోవడం, భార్య, భర్తల మధ్య కలహాలు రావటం మరియు ఎటువంటి సమస్యలకైన శాశ్వత పరిష్కారం 3 రోజులలో 100% చేయబడును. అన్ని మతాల వారికి జ్యోతిష్యం చెప్పబడును. గురూజీ కోయరాజు : రాజు గారు. సంప్ర: సెల్: 9912280354.
NTW-000

BUSINESS OFFER

★ప్రతి గ్రామం నుండి ఒక్కరికి లేదా ఇద్దరికి వ్యాపార అవకాశం. 10th ఆపై వారికి స్మార్ట్ ఫోన్లు వాడడం వచ్చిన వారు సంప్రదించండి. జనగామ జిల్లా లోని అన్ని మండలాలోని వారు. సెల్: 9182722436.
NTW-000

WATER PROOFING

★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్ః వాటర్ లీకేజీ టెక్నిషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రో, శ్రీకాంత్ 9014012652.
NTW-336940

మహిళలకు శుభవార్త

★ట్రైసిటీమహిళలకు మంచి శుభవార్త మన శ్రీ శైలి బ్యూటి పార్లర్‌లో with Govt. Certificate Free బ్యూటిషియన్ కోర్సు, టైలరింగ్, మగ్గం వర్క్ మొ॥నవి నేర్పించబడును. సంప్ర: 9989060668
NTW-000

కిరాయికి ఇవ్వబడును

★ వరంగల్ శివనగర్ (పద్మశాలి కళ్యాణ మండపం దగ్గర 2 పోర్షన్ (2 బెడ్ రూమ్‌లు+కిచన్+హా) ఇల్లు కిరాయికి ఇవ్వబడును. విశాలమైన ప్లేస్ కూడా కలిగి ఉన్నది. సంప్ర: సెల్: 9492180497.
NTW-000

WANTED

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

WANTED

★హనుమకొండలో గల ప్రముఖ కార్ డెకార్స్ నందు పనిచేయుటకు కార్ ఎల్క్ట్రిషన్స్, సూపర్‌వైజర్స్ (Female) మరియు కార్ వాషింగ్ చేయుటకు Male/Female వర్కర్స్ కావలెను. సెల్: 7995621165, 6303776310.
NTW-307

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

భూపాలపల్లి రూరల్ : బాంబులగడ్డ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ముస్లింలు

ఘనంగా బక్రీద్

- ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు
- హాజరైన ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు
- అలయ్ బలయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు

ములుగులోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భూపాలపల్లి రూరల్/కృష్ణకాలనీ/గణపురం/మొగుళ్లపల్లి/మహదేవపూర్(కాళేశ్వరం)/ఏటూరునాగారం/తాడ్వాయి/వెంకటాపురం(నూగూరు)/మంగపేట/కాటారం/టేకుమట్ల/ చిట్యాల/కన్నాయిగూడెం/ములుగు రూరల్, జూన్ 7 : త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో శనివారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం హిందువులు ముస్లింలు అలాయ్ బాలాయ్ తీసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపి మత సామరస్యాన్ని చాటారు. గణపురం మండలం చెల్పూరు, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కావాటి రవీందర్, కొత్త వెంకన్న, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. మొగుళ్లపల్లిలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు రాజసాహెబ్,ముతాలిక్ అబ్బు, సర్వర్ హాజరయ్యారు. ఏటూరునాగారంలో మసీదు కమిటీ సభ్యులు వలీబాబా, చాంద్‌పాషా, ఖలీల్, సులేమాన్, అప్సర్, సలీం పాషా, ఘనీంఖాన్, తాజుద్దీన్, ఇస్మాయిల్, ముజీప్ పాల్గొన్నారు. తాడ్వాయి మండలంలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సదర్ అక్బర్‌పాషా, మతపెద్దలు అబ్దుల్ రహమాన్, అజామ్, రఫీక్, రిషాద్, షఫీక్, రియాజ్ పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలంలో సయ్యద్ హుస్సేన్, తాజుద్దీన్, హమీద్, వలీ, బాషా, మస్తాన్ ప్రార్థనలు చేశారు. మంగపేట మండలకేంద్రంతోపాటు కమలాపురం ఈద్గాల వద్ద పలు గ్రామాలకు చెందిన ముస్లింలు నమాజ్ పఠించారు. ఇమామ్‌లు బక్రీద్‌కు సంబంధించి ఇబ్రహీం త్యాగపూరిత స్వభావ సందేశాన్ని వినిపించారు. కాటారం మండలంలో మత గురువులు హాజరై బక్రీద్ సారాంశంను వివరిస్తూ ధార్మిక ప్రసంగం చేశారు. చిట్యాల మండలకేంద్రంలో మజీద్ కౌసర్ ఏ వద్ద బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థనలో సీఐ మల్లేశ్ పాల్గొని ముస్లింలకు సుభాకాంక్షలు తెలిపారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రాజమహ్మద్, మత పెద్దలు పాల్గొన్నారు. కన్నాయిగూడెం మండలంలో రియాజుద్దీన్, షాయక్, మొహినొద్దీన్, ఇబ్రహీం పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంతో పాటు ములుగు, వెంకటాపూర్, జేడీ మల్లంపల్లి మండలాల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పూర్వికుల సమాదుల వద్ద పూలను ఉంచారు. ఇండ్లకు చేరుకొని కుటుంబ సమేతంగా పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గోవిందరావుపేట, జూన్ 7 : రానున్న విద్యా సంవత్సరంలో సిబ్బంది పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఈవో జీ పాణిని అన్నారు. చల్వాయి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం జిల్లాలోని కేజీబీవీ, టీఎస్ఎంఎస్, టీఎస్ఆర్ఈఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన పెంపొందించాలని అన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గోవిందరావుపేట, జూన్ 7 : మండలంలోని దుంపెల్లిగూడెం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను జిల్లా కార్మికశాఖ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బిల్లు కుమార్, కట్ల జనార్దన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అశోక్, ఎస్ జనార్దన్‌రెడ్డి, పద్మారెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్‌పై రెవెన్యూ ఉద్యోగుల ఫిర్యాదు

కన్నాయిగూడెం, జూన్ 7 : తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ ఓ రిపోర్టర్‌పై తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెలవురోజు కావడంతో పెండింగ్ పనులు పూర్తి చేయాలని తహసీల్దార్ కోరడంతో భూ భారతి రెవెన్యూ సదస్సులకు సంబంధించిన ఆన్‌లైన్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో కార్యాలయానికి ఓ పత్రికకు చెందిన ఇద్దరు రిపోర్టర్లు పోయి చూడగా బీర్‌కాటన్ కనపడిందని ఫొటోతీశారు. అనంతరం అధికారులు ఉన్న సోషల్ మీడియా గ్రూప్‌లో ఫొటోను పోస్ట్‌చేసి తహసీల్దార్ కార్యాలయంలో బీర్‌కాటన్ ప్రత్యక్షం అనే క్యాప్షన్ ఇచ్చారు. దీనిపై తహసీల్దార్ సర్వర్ స్పందించి సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పంపించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేయించారు. ఎవరూ ఆల్కాహాల్ తీసుకోలేదని పోలీసులు చెప్పినట్లు తహసీల్దార్ తెలిపారు. సిబ్బంది భోజనం కోసం లక్ష్మీపురంలోని హోటల్ నుంచి కాటన్‌లో పార్సిల్ తీసుకొచ్చినట్లు చెప్పారు. అది బీర్ కాటన్ కావడంతో నిజంగానే మద్యం బాటిళ్లు ఉన్నాయనే అనుమానంతో నిరాధారమైన ఫొటోను పోస్ట్ చేసినట్లు తెలిపారు. దీంతో ఫొటో పోస్ట్‌చేసిన దిశ రిపోర్టర్ చిరంజీవిపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గణేశ్, జూనియర్ అసిస్టెట్లు, ఆపరేటర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రమేశ్ కుటుంబానికి జర్నలిస్టుల చేయూత

ములుగురూరల్, జూన్ 7 : ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన జర్నలిస్టు కుంచం రమేశ్ కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, శనివారం ములుగు జిల్లాలోని వివిధ పత్రికల్లో, ఛానల్స్‌లో పనిచేస్తున్న తోటి జర్నలిస్టులు రమేశ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.35,500ల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండీ షఫీఅహ్మద్, బేతి సతీశ్ యాదవ్, జంగిలి కోటేశ్వర్‌రావు, దూడబోయిన రాకేశ్, గాదం దేవేందర్, పోలోజు రామ్మూర్తి, గుడ్ల రాజు, బైకాని నట్రాజ్, సంపత్, ఎనగందుల కొమురయ్య, కోరె అరవింద్, బానోత్ వెంకన్న, కూనూరు మహేందర్, రజిత్, రాజు, వెంకన్న, సంజు, సతీశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కృష్ణకాలనీ, జూన్ 7 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ భూపాలపల్లి కే విశ్వాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ మంజూరు నగర్ ఫీడర్‌పై చెట్ల కొమ్మలు తీయడం, మరమ్మతు పనుల చేస్తున్నందున జవహర్‌నగర్ కాలనీ, కేటీకే- 5 ఇంక్లైన్ కమాన్, లారీల అడ్డా, మైసమ్మకాలనీ, కలెక్టరేట్, మంజూర్‌నగర్, జీఎంఆర్ వెంచర్, వెంగల్‌రావు వెంచర్, బీసీకాలనీ, మాధవరావుపల్లి కాలనీ, కుందూరుపల్లి ప్రాంతాల్లో నేడు (ఆదివారం) ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి

రైతులతో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

కన్నాయిగూడెం, జూన్ 7 : మండలంలో బాండ్ మక్కజొన్న వేసి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల రైతు సంఘం అధ్యక్షుడు కావిరి నాగయ్య ఆధ్వర్యంలో మక్కజొన్న బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి హాజరైన వెంకటరెడ్డి మాట్లాడుతూ నకిలీ మక్కజొన్న సీడ్ విత్తనాలను అందించి రైతులను అప్పులపాలు చేసిన సదరు బాండ్ మక్కజొన్న ప్రతినిధులు నష్టపరిహారం చెల్లిస్తామని ఇంతవరకు ఖాతాకు జమచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు రైతుల ఖాతాల్లో డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదంటే భారీ ఎత్తుల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, సుధాకర్, రామారావు, పాషా, లక్ష్మీపతి, పాపారావు, రవీందర్, మహేశ్, శ్రీను పాల్గొన్నారు.

ఓపెన్ పది, ఇంటర్ ఫలితాల విడుదల

ఎస్ఎస్‌సీలో 69.04 శాతం, ఇంటర్‌లో 67.17 శాతం ఉత్తీర్ణత

హనుమకొండ చౌరస్తా, జూన్ 7 : ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఎస్ఎస్‌సీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,478 అభ్యర్థులు హాజరుకాగా 1,711,(69.04 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారని, ఇంటర్‌లో 4,449 అభ్యర్థుల హాజరు కాగా 2,989 (67.17 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారని ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సదానందం తెలిపారు. ఎస్ఎస్‌సీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 269 అభ్యర్థులు హాజరుకాగా 216(80 శాతం), మహబూబాబాద్ నుంచి 441 అభ్యర్థులు హాజరు కాగా 337(76 శాతం), వరంగల్ నుంచి 478 మంది అభ్యర్థులు హాజరు కాగా 127(26.7 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని, హనుమకొండ జిల్లాలో 390 మంది హాజరుకాగా 318(81.6 శాతం), జనగామ జిల్లాలో 349 మందికి 293(84 శాతం), ములుగు జిల్లాలో 553 అభ్యర్థులు హాజరు కాగా 420(76 శాతం) మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

ఇంటర్మీడియట్‌లో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 349 అభ్యర్థులు హాజరుకాగా 302(76.6 శాతం) మంది, మహబూబాబాద్ జిల్లాలో 657 మందికి 488 (74.2 శాతం), వరంగల్ జిల్లాలో 650 మందికి 323(49.7 శాతం), హనుమకొండ జిల్లాలో 997 మందికి 673(67.5శాతం), జనగామ జిల్లాలో 942 మందికి 777(82.48), ములుగు జిల్లాలో 809 మంది హాజరుకాగా, 426(51.6 శాతం)మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

హోంగార్డు కుటుంబానికి చేయూత

- ఆర్థిక సాయం అందించిన తోటి హోంగార్డులు
- నమస్తే కథనానికి స్పందన

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 7 (నమస్తే తెలంగాణ) : క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన హోంగార్డు మామిడాల శంకర్ కుటుంబానికి తోటి హోంగార్డులు చేయూతనందించారు. హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల అశోక్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని హోంగార్డులు తమవంతుగా ఇచ్చిన డబ్బులను మృతుడి భార్య విజయలక్ష్మికి అందజేశారు. గత నెల 31న 'నమస్తే తెలంగాణ'లో 'హోంగార్డు కుటుంబానికి దిక్కెవరు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి తోటి హోంగార్డులు స్పందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ శంకర్ మృతితో అతడి కుటుంబం రోడ్డున పడిందని, అతడి భార్య విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్నదన్నారు. వారి ఇద్దరు అమ్మాయిల పరిస్థితి దిక్కుతోచని విధంగా మారిందని, ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. వారుండడానికి ఇందిరమ్మ ఇవ్వడంతో పాటు మృతుడి భార్య లేదా కూతురుకు డిపార్టుమెంట్‌లో ఏదైనా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.

బెల్ట్ షాపుల్లోనే లైట్ బీర్లు

మహదేవపూర్ (కాళేశ్వరం) జూన్ 7 : కాళేశ్వరంలో వైన్ షాపు నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో నింధనలు తుంగలో తొక్కుతున్నారు. శుక్రవారం మండలకేంద్రానికి చెందిన పలువురు వ్యక్తులు కింగ్ ఫిషర్ లైట్ బీర్లను కొనుగోలు చేసేందుకు ఓ వైన్ షాపునకు వెళ్లారు. షాపులో బీర్లు ఉన్నప్పటికీ లేవని చెప్పడంతో ఖంగుతిన్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే అవి బెల్ట్ షాపులు మాత్రమే విక్రయిస్తామని చెప్పడం గమనార్హం. ఎమ్మార్పీ ధరకు కస్టమర్లకే విక్రయించాల్సి ఉండగా స్టాక్‌ను బెల్ట్ షాపులకు అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇవన్ని విషయాలు తెలిసినా ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలి

భూపాలపల్లి డీఈవో రాజేందర్

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో ఎం రాజేందర్

భూపాలపల్లి రూరల్, జూన్ 7: విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రా జేందర్ అన్నారు. శనివారం భూ పాలపల్లి పట్టణంలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో బడిబాట కరపత్రాన్ని డీఈవో ఆవిష్కరించారు. టెన్త్‌లో అత్యుత్తమ మార్కులు (551/600) సాధించిన విద్యార్థి కే అజయ్‌ని సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, న్యూ ట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వసతి గృహాలు, పాఠశాలలు, విద్యాసంస్థల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పా రు. బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. స్వయం సహాయక బృందాలు, మెప్మా తదితర మహిళా సంఘాల సభ్యులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈ వో అజ్మీరా దేవా, జిల్లా సామాజిక సమన్వయకర్త సామల రమేశ్, క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, ప్రణాళిక సమన్వయకర్త డీ రాజగోపాల్, జంగేడు పాఠశాల హెచ్ఎం అశోక్ పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యనే చదువుకు పునాది

ఏటూరునాగారం/వెంకటాపురం(నూగూరు) : మండల కేంద్రంలో శనివారం మనం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండు, ఆకులవారిఘనపూర్ పరిధిలో సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరి చదువుకోవాలని కోరారు. సొసైటీ వ్యవస్థాపకుడు చౌలం నర్సింహారావు, ఉపాధ్యాయులు సారంగపాణి, రాజు, రాములు, వంశీశ్రీ, నిర్మ, కృష్ణమూర్తి, అన్నపూర్ణ, శ్రీను, సతీశ్ పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో సత్యనారాయణ పలు గ్రామాల్లో తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ విద్యపై అవగాహన కల్పించారు. హెచ్ఎం శ్యామల, ఉపాధ్యాయుడు కామేశ్వరరావు పాల్గొన్నారు.

వెంకటాపురం(నూగూరు) బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

విగ్రహ ప్రతిష్ఠాపనకు సిరికొండ విరాళం

టేకుమట్ల, జూన్ 7 : మండలంలోని వెంకట్రావుపల్లి, కుమ్మరిపల్లి, జోడుపల్లె గ్రామాలకు సంబంధించిన ఊర పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్సీ, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మదుసూధనాచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిరికొండ ప్రశాంత్ కలిసి రూ.10,116 విరాళంగా అందజేశారు. విరాళాన్ని మండల కార్మిక శాఖ మండలాధ్యక్షుడు రామకృష్ణగౌడ్ గ్రామ నాయకులతో కలిసి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహణ కమిటీకి